

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,14 డిశంబర్ 2025

8 పేజీలు


# రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసిన జగన్

**- రూ.47 లక్షలతో అభివృద్ధి పనులకు మంత్రి 'నిమ్మల' శంకుస్థాపన**





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**వైసిపి ఐదేళ్లపాలనలోమొత్తం తుడిచిపెట్టుకు పోయి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి అప్పులు మిగిల్చిన ప్రజా ద్రోహి జగన్ అని రాష్ట్ర జలవనులశాఖ మంత్రి డాక్టర్‌నిమ్మల రామా నాయుడు అన్నారు. నేడు ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి, సంక్షేమాన్ని అమలుచేస్తున్న కూటమి ప్రభుత్వాన్నిప్రజలంతా ఆశీర్వదిం చాలని కోరారు. పాలకొల్లు మండలం వడ్లవానిపాలెం గ్రామంలో ఆర్‌జి ఎస్ ఏనిధులు 32 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణ పనులకు, పెచ్చెట్టి పాలెంలో ఓఎన్జిసి నిధులు 15లక్షలతో స్మశాన వాటిక అభివ ృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి మంత్రి రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఆయనకు గ్రామస్తులు ముఖ్యంగా పెద్ద సంఖ్యలో మహిళలు స్వాగతం పలికారు. ఈ సందరరేగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడారు. దొంగకు తాళాలిస్తే దోచుకు పోయినట్లుగా గత ప్రభుత్వం దోపిడీ,లూటీతో ప్రతి వ్యక్తిపై 2.40లక్షలు అప్పుమోపగా కూటమి ప్రభుత్వం

- తరువాయి 2లో..

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో ఎమ్మెల్యే బాలరాజు భేటీ

**- రోడ్ల నిర్మాణానికి రూ.50 కోట్ల నిధుల మంజూరుకు వినతి**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** పోలవరం నియోజకవర్గం రహదారులఅభివృద్ధి కొరకు 50కోట్లు నిధులు మంజూరుచేయాలని శాసన సభ్యులు చిర్రి బాలరాజు ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను కోరారు.

శనివారం మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ను చిర్రిబాలరాజు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందరరేగా శాసనసభ్యులు బాలరాజు ప్రకటనలో పేర్కొంటూ పోలవరంనియోజకవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధి, రహదారి నిర్మాణాల కోసం సుమారు రూ.50కోట్ల నిధులు మంజూరు చేయాలనిఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కోరారు. అలాగే కొయ్యల గూడెంప్రభుత్వఆసుపత్రిని 30పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని

- తరువాయి 2లో..

## సిద్ధాంతం వద్ద 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంవద్ద విజిలెన్స్,రెవెన్యూ, పౌర సరఫరా అధికారులు సంయుక్తంగా తనికీ చేపట్టి, 30 క్వింటాల్ పిడిఎస్ రేషన్ బియ్యం అక్రమంగా రవాణాచేస్తున్న వ్యాన్‌ను పట్టుకున్నారు. రూ.1.2 లక్షల విలువైన బియ్యం,రూ.4.5లక్షల విలువైన వాహనం సహా మొత్తం రూ.5.7లక్షల విలువైన సరుకును సీజ్ చేశారు. పిడిఎస్ రైస్ యజమాని గెల్లి వెంకట విశ్వనాథ గుప్తాను ప్రశ్నించగా,ఆయన కార్డుదారుల నుంచి కేజీకిరూ.18కు కొనుగోలుచేసి, కేజీకి రూ.22కు అమ్ముతున్నానని ఒప్పుకున్నాడు.గెల్లి వెంకట విశ్వనాథ గుప్తా, తేటి వెంకటేష్,లంక వెంకట్రావు, చోడపనేని సాయి దుర్గ ప్రవీణ్, గోకరపు అవినాష్ అనే ఐదుగురిపై నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం కేసు నమోదు చేశారు.

# ఉద్యోగులు విధుల నిర్వహణతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

**- ఉద్యోగుల క్రీడా పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నాగరాణి**





**భీమవరం,మేజర్‌న్యూస్:** గోదావరి క్రీడోత్సవాలలో భాగంగా శనివారం ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణిభీమవరం డివిజన్‌ఉద్యోగుల క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈసందరరగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గోదావరి క్రీడోత్సవాలలో భాగంగా నేటి నుండి జిల్లావ్యాప్తంగా రెవెన్యూ డివిజన్ల వారీగా

- తరువాయి 2లో..

# రాజీ మార్గం రాజమార్గం - ఇద్దరూ విజేతలే

**- పంతాలకు పోయి,కోర్టులకు వచ్చి సమయాన్ని,డబ్బును వృథా చేసుకోవద్దు**

**- రాత్రి వరకు 10,361 కేసుల పరిష్కారం : జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, లోక్ అదాలత్‌ను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి లాంఛనంగా ప్రారంభించారు. శ్రీదేవి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ నందు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా 34 బెంచీలను ఏర్పాటుచేయడం జరిగిందని,కక్షిదారుల సౌకర్యార్థం హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు

- తరువాయి 2లో..

# అధికార పార్టీ అరాచకాలను నిలదీయండి

**- మున్సిపల్ చైర్ పర్సన్‌కు మాజీ సీఎం జగన్ భరోసా**



**తాడేపల్లి,నరసాపురం,మేజర్‌న్యూస్:** నరసాపురంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిలదీయాలని వైసీపీ పార్టీ మీకు అండగా ఉంటుందని ఆపార్టీ రాష్ట్రఅధ్యక్షులుమాజీ ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్ రెడ్డి తెలిపినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని జగన్ నివాసంలో చైర్ పర్సన్,ఆమెభర్తస్థానిక 8వవార్డు కౌన్సిలర్ జయరాజు లు కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల నరసాపురం మున్సిపాలిటీలో జరుగుతున్న పరిణామాలను వివరించారు.

- తరువాయి 2లో..

# బాల,బాలికల్లో జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించాలి






**– ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి**
**: ఉత్సాహంగా 2వ రోజు హేలాపురి బాలోత్సవం**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో కులాలు, మతాలు ప్రాంతాలకు అతీతంగా జాతీయ సమైక్యతా భావాన్ని బాలోత్సవాలు పెంపొందిస్తాయని ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ పిడియఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి అన్నారు.శనివారం స్థానిక సిద్ధార్థ క్వెస్ట్ విద్యా సంస్థల ఆవరణలో డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు ప్రాంగణంలో హేలాపురి బాలోత్సవం ఆవరణలో 2వ రోజు అత్యంత ఉత్సాహపూరితమైన వాతావరణంలో ఉత్సాహంగా ఉల్లాసంగా కొనసాగింది. 2వ రోజు ప్రారంభ సభకు బాలోత్సవం ప్రధాన కార్యదర్శి దేవరకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ గోపిమూర్తి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులను యంత్రాలుగా మరమనుసులుగా మార్చే విద్యా విధానం కొనసాగుతుందని చెప్పారు. విద్యార్థుల్లో సాంస్కృతిక జీవనం, సోదర భావం,సమానత్వం వంటి అంశాలను నేటి విద్యా వ్యవస్థ విస్మరించిందని అభిప్రాయపడ్డారు. హేలాపురి బాలోత్సవం కార్యనిర్వహక కార్యదర్శి గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ కొత్తగూడెంలో ప్రారంభమైన బాలోత్సవం రాష్ట్రవ్యాప్తంగా 45 కేంద్రాలలో దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు. విద్యార్థులను పరిపూర్ణ పౌరులుగా తీర్చిదిద్దడంలో బాలోత్సవం కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు సెట్ వెల్ సీఈఓ కె.ఎస్ ప్రభాకర్, బాలోత్సవంఅధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు,అకడమిక్ అంశాల సమన్వయకర్త ఎస్.కె.ముస్తఫా అలీ, మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత కోనేరు సురేష్ బాబు, ఎన్జీవో అసోసియేషన్ పూర్వ జిల్లా అధ్యక్షులు లాంవిద్యాసాగర్, ఎయిర్ ఇండస్ట్రీస్ చైర్మన్‌కె.కె.కుమార్ గుప్త,జి.ఎస్.ప్రసాద్,డాక్టర్ బి.సుబ్బారావు, కె.అబ్రహం, సూర్య గ్రూప్ఆఫ్‌కంపెనీచైర్మన్‌చామర్తి కృషారావు,అప్పుస్మా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కడియాల విజయలక్ష్మి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.రవికుమార్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు అన్నే వెంకటేశ్వరరావు విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎ.రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యాన్ని చాటిన బాలోత్సవం –రెండవ రోజు బాలోత్సవంలో మట్టితో బొమ్మలు తయారుచేయడం,పేపర్ క్రాఫ్ట్స్, కథలు చెప్పడం, మైక్రో ఆర్ట్, క్విజ్,జానపద నృత్యాలు,ఏకపత్రాభినయనాలు,లఘు నాటికలు,చిత్ర సమీక్ష,బెస్ట్ ఫ్రం వేస్ట్,మ్యాజిక్ షో, మెమరీ టెస్ట్, పద్యం భావం వంటి అంశాలలో విద్యార్థులు ఉత్సాహపూరితంగా పాల్గొని ప్రదర్శనలు ఇచ్చారు. మూడవరోజు కూడా బాలోత్సవం కొనసాగనుంది.న్యాయ నిర్ణయేతలు విద్యార్థుల శక్తి సామర్థ్యాలను గమనించి విజేతలను నిర్ణయస్తున్నారు.

## బూత్‌లను పరిశీలించిన మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్



**భీమవరం / నరసాపురం, మేజర్ న్యూస్ :** భీమవరం మండలం పెద్ద గురువు,చిన్న గురువు బూత్ నెంబర్ 197, 198లో బూత్ పరిశీలనలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో విషయాలను పరిశీలించి బూత్ కన్వీనర్లతో, గ్రామ ప్రెసిడెంట్లతో మాట్లాడి అక్కడ పార్టీ బలోపేతం కోసం సూచనలు ఇచ్చారు. దీనిలో భాగంగా బూత్ కన్వీనర్లు పలు విషయాలను పెద్దిరాజు దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ కొయ్యల గడ్డ గణపతి, క్లస్టర్ ఇంచార్జ కాసాని రామ ఆంజనేయులు, గ్రామ ప్రెసిడెంట్ పిల్లి ఏసు రత్న రాజు, బస్వాని ముత్యలు రాజు బూత్ కన్వీనర్ వెలగలేటి కిషోర్, బూత్ కన్వీనర్ పైడి ప్రకాష్,కన్వీనర్ పైడి యాకోబ్ రాజు తదితరులు పాల్గున్నారు.

## ప్లస్ హైస్కూల్లో జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ రన్నింగ్ పోటీలు




**కామవరపుకోట, మేజర్ న్యూస్:** మండలకేంద్రమైన కామవరపుకోట జిల్లాపరిషత్ ప్లస్ హైస్కూల్లో జూనియర్స్,సీనియర్స్ క్రాస్ కంట్రీ రన్నింగ్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. అండర్ 16,18, 20 విభాగాల్లో బాలురు,బాలికలకు విడివిడిగా పోటీలు నిర్వహించారు. ఈపోటీల విజేతలు ఈనెల డిసెంబర్ 24న కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఏలూరు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి దేవరపల్లి ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో గుళ్ల ప్రసాదరావు, మళ్ల రాజా,హెచ్ఎం గవరరాజు, పాఠశాల ఉపాధ్యాయులు నల్లమోతుల సత్యనారాయణ పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో ఎమ్మెల్యే బాలరాజు భేటీ

మొదటిపేజి తరువాయి

విజ్ఞప్తి చేశారు.అదనంగా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై అధినేతతో భేటీలో సుధీర్ఘంగా చర్చించినట్లు పేర్కొన్నారు. పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.

# ఉద్యోగులు విధుల నిర్వహణతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

మొదటిపేజి తరువాయి

పోటీలు ప్రారంభించు కోవడం జరిగిందన్నారు. ఒకప్పుడు క్రీడా పోటీలు అంటే రెవిన్యూ,పోలీస్‌శాఖలో మాత్రమే జరిగేవని, కానీ నేడు జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులతోఈక్రీడోత్సవాలు నిర్వహిస్తున్నామ న్నారు.ఈపోటీల్లో పాల్గొనేందుకు జిల్లావ్యాప్తంగా 3,500 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. భీమవరం డివిజన్‌పరిధిలో ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల, నరసాపురంపరిధిలోవైఎన్ కళాశాల, తాడేపల్లిగూడెం పరిధిలో శశి కళాశాలలోను క్రీడలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈక్రీడా పోటీలలో క్రికెట్, వాలీబాల్, షటిల్, చదరంగం, క్యారమ్స్, షాట్పుట్, టెన్నికాయిట్, త్రోబాల్ వంటి విభాగాల్లో మహిళలకు, పురుషులకు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడ పోటీల ద్వారా ఉద్యోగులలో ఒక స్నేహపూర్వక వాతావరణం, శాఖల మధ్య సమన్వయం ఏర్పడుతుందన్నారు. అధికారులు, ఉద్యోగులు తమ విధులు నిర్వహణతో పాటు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలన్నారు.జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేడు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గోదావరి క్రీడా సంబరాలు పేరిట మూడు డివిజన్లో క్రీడ పోటీలు ప్రారంభించడం జరిగిందన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం డివిజన్ క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులతో పరిచయం అనంతరం క్రికెట్, వాలీబాల్, షటిల్ పోటీలను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి క్రికెట్, వాలీబాల్,షటిల్ పోటీలలో క్రీడాకారులతో కలసి ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డిఓ కె.రామచంద్రారెడ్డి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎన్.మోహన్ దాస్, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, డీఈవో ఇ.నారాయణ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు,బీసీ సంక్షేమశాఖ అధికారి ఏవి సూరిబాబు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రా రెడ్డి,తహసిల్దార్ రావిరాంబాబు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసిన జగన్

మొదటిపేజి తరువాయి

మాత్రంఆభారాన్ని మీపై వేయకుండా చేసిన అప్పును,వడ్డీని చెల్లిస్తూనేఅభివృద్ధి,సంక్షేమాన్నికొన సాగిస్తుందన్నా రు. జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే గోచిగుడ్డ కూడా మిగిలేది కాదన్నారు. జగన్ కేంద్రం నుండి పంచాయితీలకు ఇచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టించాడన్నారు. పంచాయతీరాజ్ ద్వారా గ్రామీణ రహదారుల అభివృద్ధికి2వేలకోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించిందన్నారు.

గ్రామంలో గత టిడిపి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయని గత వైసిపి పాలనలో రూపాయి పని నోచుకోలేదన్నారు. నేడు మళ్ళీ కూటమి ప్రభుత్వంలో నిధులు ఇబ్బందులు ఉన్న ఓఎన్జిసి నుంచి సి ఎస్ఆర్ ఫండ్స్ 15లక్షల తీసుకువచ్చి స్మశాన వాటిక అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.మరో 35 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణ పనులు చేస్తున్నామని భవిష్యత్తులో ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు అవసరమైన అన్ని పనులు చేస్తామని మంత్రి రామానాయుడు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాలకొల్లు తాసిల్దార్ యడ్ల దుర్గా కిషోర్, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ మోహన్, గ్రామ పెద్దలు, మాజీ ఉపసర్పంచ్ పెనుమత్స సాయిరాజు,కూటమి నాయకులు ఉన్న మట్ల కబర్ది, సర్పంచ్ పెనుమత్స పద్మ,ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి,పాముల రజనికుమార్,తుల రామలింగేశ్వరరావు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు ,పెనుమత్స శ్రీనివాస రాజు,యేసు రాజు,అల్లం బుజ్జి, కలిదిండి రామచంద్రరాజు, సాధనాల దుర్గబాబు,జోగు దుర్గారావు తమ్మిరెడ్డి చిన్న, తమ్మి రెడ్డి తేజ,భావిన విజయ్ కుమార్, కసుకుర్తి శ్రీలక్ష్మి,కాస పద్మ,బొల్ల రామకృష్ణ, పెనుమత్స పెనుమత్స సత్యనారాయణ రాజు, నెక్కింటి ఆదినారాయణ, బోడపాటి వెంకటనారాయణ, బుజ్జి, కుక్కల సత్యనారాయణ, పోతుల సూరిబాబు, గ్రామ ప్రజలు తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## రాజీ మార్గం రాజమార్గం - ఇద్దరూ విజేతలే

మొదటిపేజి తరువాయి

చేయడం జరిగిందని తెలిపారు.అలాగే నెల రోజుల నుండి నిర్వహిస్తున్న ప్రీ లోక్ అదాలత్ సిటింగ్స్, మధ్య వర్తిత్వం వల్ల 5 కేసులలో 50లక్షల పైబడి వాహన ప్రమాద భీమా కేసులలో పరిహారంగా కక్షిదారులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అత్యధికంగా రూ 73 లక్షల రూపాయలను చోళ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి సంబంధించి రాజీచేయడం జరిగిందని తెలియజేశా రు. కావున కక్షదారులు సత్వర పరిష్కారం కోసం లోక్‌అదాలత్‌ను వినియోగించుకుని, తమ కేసులను పరిష్కరించు కోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లాజడ్జి యు.ఇందిరా ప్రియ దర్శిని, ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి ఐ.శ్రీనివాసమూర్తి, స్పెషల్ జడ్జి ఫర్ ఫోక్సో యాక్ట్ కేసుల జడ్జి కుమారి కె.వాణిశ్రీ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కే.కే.వి.బుల్లికృష్ణ,అదనపు సీనియర్ సివిల్ జడ్జి పి.ఎస్.వి.బి.కృష్ణ సాయి తేజ,బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు కొనే సీతారాం, ప్రభుత్వ న్యాయవాది నియమాల సుబ్రహ్మణ్యం, లోక్ అదాలత్ సభ్యులు కాణాల కృష్ణమూర్తి, కృష్ణారావు, అబ్బినేని విజయకుమార్, ఇతర న్యాయ మూర్తులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు. రాత్రి 7.30నిమిషాల వరకు 10361 పెండింగ్ కేసులు 165 ప్రీలీటిగేషన్ కేసులను రాజీ చేసినట్లుగా తెలియచేశారు.వీటిలో 147 వాహన ప్రమాద బీమా కేసులను రాజీచేసి సుమారుగా 14కోట్ల వరకు పరిహారంగా కక్షి దారులకు అందించడం జరిగిందని తెలిపారు.

## అధికార పార్టీ అరాచకాలను నిలదీయండి

మొదటిపేజి తరువాయి

పట్టణంలో డంపింగ్‌యార్డ్ సమస్యకు పరిష్కారం చూపకుండా,స్థానిక ఎమ్మెల్యే ప్రోద్భలంతో చెత్తను వైఎస్సార్‌సీపీ హయాంలో 8వేలమందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన మంగళగుంట పాలెంలో డంప్ చేయాలని చూడటం, తమపార్టీ కౌన్సిలర్లు దీనిని వ్యతిరేఖించడంతో కూటమి కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయానికి తాళాలు వేసి తమ పార్టీ కౌన్సిలర్లును నిరరేధించడం, కమిషనర్ అవినీతి వ్యవహారాలు తదితర అంశాలను జగన్‌కు వివరించినట్లు చైర్‌పర్సన్ వెంకటరమణ చెప్పారు.

అధికార పార్టీ అక్రమాలను ధైర్యంగా ఎదుర్కోవాలని, పార్టీ అధినాయకత్వం పూర్తిగా అండగా ఉంటుందని జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చినట్టు ఆమె తెలిపారు.

# విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన




**ఏలూరు రూరల్, మేజర్ న్యూస్ :** ఏలూరు రూరల్ మాదేపల్లి, శ్రీ పరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్ )చైల్డ్ మ్యారేజ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆర్.వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బాల్య వివాహ వ్యతిరేకంపై ప్రతిజ్ఞ,భారీర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ మ్యారేజ్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్.వినోద్ కుమార్ మాట్లాడుతూ 100 రోజుల బాల్య వివాహ వ్యతిరేకంలో భాగంగా జిల్లాని ఒక సంవత్సర కాలంలో బాల్య వివాహ రహితజిల్లాగా తయారు చేయాలని,బాల్య వివాహం చట్టరీత్య నేరం.మన నగరంలో ఎవరైనా బాల్య వివాహానికి ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన యెడల చైల్డ్ హెల్ప్ లైన్ 1098,100,112కి, గ్రామ సర్పంచ్,గ్రామపంచాయతీ సెక్రెటరీ,గ్రామ మహిళాసంరక్షణ అధికారి,బాల్య వివాహ నిరోధిక అధికారులకు సమాచారాన్ని అందించాలని కోరారు.మాదేపల్లిహై స్కూల్ హెచ్.ఎం ఎస్.వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు మంచి విద్యను చదివిఉన్నత స్థాయిలో ఉండాలని ఉండాలని, బాల్య వివాహాలు బాలికల విద్య,రక్షణ,ఆరోగ్యం అభివ ృద్ధికి ఆటంకమే అన్నారు.బాల్య వివాహాలపై విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు.శ్రీపారు హైస్కూల్ హెచ్.ఎం మీనా కుమారి మాట్లాడుతూ బాల్యవివాహాలనుఅరికడదాం, నేటిసమాజంలో బాల్య వివాహాల వల్ల బాలబాలికలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, జి.రాజ్యలక్ష్మి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైరల్ జ్వరాలపై అవగాహన



**పెనుగొండ ,మేజర్ న్యూస్:** పెనుగొండ మండలం వడలి 2 ఏరియా జాంపేట రామాలయం ఎదురు,వెనుక వీధులలో సర్వే నిర్వహించి వర్షాకాలం ముగిసిన తరుణంలో పరిసరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రుబ్బురోళ్ళు,పాత టైర్లు ,త్రాగిపడేసిన కొబ్బరిబోండాలలోని నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని శుభ్రంగా ఉంచుకోవాలని తెలుపుతూ అవసరం మేరకు పారాసిటమోల్, సిట్రిజిన్ , ఎమోక్సలిన్, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందించారు .కార్యక్రమంలో మండల టీడీపీ కార్యదర్శి ఉప్పలపాటి చంటి ,వడలి హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు తెలగ,కాపు ఆత్మీయ సమ్మేళనం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** ఈనెల 14 ఆదివారం మండలంలోని సీతారాంపురం లేస్ పార్క్ పక్కన నిర్వహించనున్న తెలగా కాపు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లను నాయకులు పరిశీలించారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమంలో సుమారు 25 వేల మంది కాపు కుటుంబీకులు హాజరుకానున్నారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లను పరిశీలించారు. నియోజకవర్గ కన్వీనర్ కోటిపల్లి సురేష్, పట్టణ,మండల కన్వీనర్లు తమ్మిశెట్టి బాబ్జి, అడబాల అయ్యప్ప నాయుడు ఆత్మీయ సమ్మేళనం వివరాలను వెల్లడించారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, మహిళలు, పిల్లల కోసం వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామన్నారు. పండుగ వాతావరణం ను తలపించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తెలగా కాపు సోదరులంతా కుటుంబ సమేతంగా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగ్గిలపు మురళి, పులపర్తి ప్రతాప్, పులఖండం వీరరాఘవులు, కావలి నాని, యర్రం శెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మేడవరపు అశోక్ తల్లి వరాలమ్మ మృతి



**కామవరపుకోట, మేజర్ న్యూస్:** చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్దివంగత మేడవరపు అశోక్తల్లి, కామవరపుకోట ఎంపీపీ మేడవరపు సత్యఛాయా విజయలక్ష్మి అత్తయ్య మేడవరపు వరాలమ్మ మృతిచెందారు.

వరాలమ్మ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.

రాజశేఖర్ రెడ్డితో పాటు ఆయన భార్య వైఎస్.

విజయలక్ష్మికి చాలా సన్నిహితంగా ఉండేవారు. తర్వాత మేడవరపు కుటుంబానికి వైసీపీ అధినేత జగన్తోనూ అంతే అనుబంధం కొనసాగుతోంది. శనివారం కేఎస్.రామవరంలో వరాలమ్మ అంత్యక్రియలు నిర్వహించారు. వరాలమ్మ మృతికి పలు పార్టీలకు చెందిన నాయకులు సంతాపం తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 1,001 కేసులు పరిష్కారం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. చైర్మన్ ,జూనియర్ సివిల్ జడ్జ్ సిహెచ్ కిషోర్ కుమార్ అధ్యక్షత వహించారు ,జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కె ఎస్ ఆర్ తేజస్వి పాల్గొన్నారు. శనివారం ఐపిసి కేసులు 70, ఎక్సైజ్ కేసులు105, సివిల్ కేసులు 30 ,మనోవర్తి కేసులు 4,గృహహింస చట్టం కేసులు 2,చెక్కు బౌన్స్ కేసులు 29,బెంచ్ కోర్ట్ కేసులు 731,బిఎస్ఎన్ఎల్ కేసులు 30 మొత్తం 1001 కేసులు పరిష్కారం అయ్యాయని ఆయన తెలిపారు.కార్యక్రమంలో భాగంగా బార్ అధ్యక్షులు జిఎస్ఆర్ మూర్తి,బెంచ్ మెంబర్స్ బి.లతా కుమారి,బి సాయికుమారి,న్యాయవాదులు పోలీసు అధికారులు కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి వేదిక



**భీమడోలు,మేజర్ న్యూస్ :** రాజీమార్గం ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి వేదిక అని భీమడోలు జూనియర్ సివిల్ జడ్జికోర్టు న్యాయ మూర్తి “ఎస్ ప్రియదర్శిని నూతక్కి” అన్నారు. భీమడోలు న్యాయస్థానం ఆవరణలో శనివారం జాతీయ లోక్అదాలత్ కార్యక్రమాన్ని న్యాయమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందదరేగా భీమడోలు, ద్వారకాతిరుమల, దెందులూరు పోలీస్ స్టేషన్ ల పరిధిలో సాయంత్రం 4గంటలు వరకు మొత్తం 150కేసులను రాజీమార్గంలో పరిష్కారం చేసారు. వీటిలో 120 క్రిమినల్ కేసులు, 15మనోవర్తి, చెక్ బౌన్స్ కేసులు, 15 సివిల్ తగదాలు కేసులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో ప్రత్యేకంగా 2008లో సివిల్ తగాదా విజయవంతంగా రాజీ చేసినట్లు, అదేవిధంగా 2012 నుంచి విడివిడిగా ఉంటున్న భార్యభర్తలను కలపడం, అలాగే 2015 కొట్లాట కేసును రాజీ చెయ్యడం జరిగిందని ఈ మూడు ప్రత్యేక కేసులలో వారిని న్యాయమూర్తి అభినందించారు. ఈసందర్భంగా జాతీయ లోక్అదాలత్ లో కేసులు రాజీ చేసుకోవడం ద్వారా ఇరుపక్షాలకు సమన్యాయం జరుగుతుందని, దీనివల్ల రెండు వైపుల గల ఫిర్యాదుదారులకు సమయం ఆదా అవుతుందన్నారు. బార్ అసోసియేషన్ అడ్వకేట్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంత అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి





## - గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నాయక్

**బుట్టాయిగూడెం,మేజర్న్యూస్:** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎంఎం నాయక్ స్పష్టం చేశారు. మండలంలోని కోట రామచంద్రపురం ఐటిడిఎ వద్ద అన్ని శాఖల అధికారులతో శనివారం రివ్యూ నిర్వహించారు. ఆయా శాఖలలో జరిగిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు.పనులు జరగని వాటిపై ఆరా తీశారు. పెండింగ్ పనులను త్వరితగతినపూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం మండలంలోని బుసరాజుపల్లి గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల,కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు.వంటశాలను సందర్శించి వండుతున్న వంటలను పరిశీలించి నాణ్యత పాటించాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు.ఆయనతోపాటు ఐటీడీఏ పీవో కె.రాములు నాయక్, బుట్టాయిగూడెం జీలుగుమిల్లి ఏటిడబ్ల్యూ ఓలు జనార్ధన్, శ్రీవిద్య, ఐటీడీఏ మేనేజర్ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# సెయింట్ థెరిస్సాలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**ఏలూరు,మేజర్ న్యూస్ :** సెయింట్ థెరిస్సా స్వయం ప్రతిపత్తి మహిళా కళాశాలలో శనివారంథెరెసియన్ అలుంనిఅసోసియేషన్ (టా) ఆధ్వర్యం లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. ముందుగా ప్రార్థన గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సూపరియర్, కరెస్పాండంట్ మదర్ ఎర్నిస్టిన్ ఫర్నేండెజ్ మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థినిగా తాను గర్వపడుతున్నానని, విలువలతో కూడిన విద్యార్థుల వర్తన, విద్య పట్ల గల అంకిత భావం దేవుని పట్ల గల భయభక్తులు కలిగిన నాటి రోజులను గుర్తు చేసుకున్నారు.అనంతరం 70 మంది విద్యార్థులకు స్నేహిత స్కాలర్షిప్‌లు అందజేశారు. గౌరవ అతిథి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ తెరీషజియన్ కుటుంబ సభ్యురాలిగా నాలుగు దశాబ్దాల సుదీర్ఘప్రయాణాన్ని పలుఅనుభవాలను అనుభూతుల ను పంచుకున్నారు. కళాశాల పురోగతిలో తాను భాగస్వామి కావడం గర్వకారణం అన్నారు.కళాశాల పూర్వ విద్యార్థులు మదర్ ఆర్నాస్టిన్ ఫెర్నా నాండేజ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ నాయకత్వ లక్షణాలను, సేవాభావాన్ని కొనియాడారు. వారికి ఆత్మీయ సత్కారాన్ని అందించారు. ఈ విద్యా సంవత్సరంలో డాక్టరేట్ పట్టాలు అందుకున్న ఇంటర్మీడియట్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ఫాతిమా డిగల్,ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఏ జ్యోతి డాక్టర్ జి జ్యోతి డాక్టర్ ఎం దుర్గాదేవి ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఫిలోమినాలను కళాశాల యాజమాన్య సభ్యులు అధ్యాపకులు సత్కరించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో సుపీరియర్ అండ్ కరస్పాండెంట్ మదర్ ఆర్న స్టేన్ ఫర్నా డేస్,ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ సునీల రాణి కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ సిస్టర్ సునీల రాణి అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం తెరిసియన్ అల్యూమిని అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ సిస్టర్ మర్సి, సెక్రటరీ ఫిజిక్స్ విభాగాది పతి డాక్టర్ కే. శ్రీలత వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి.బి.ఆర్.జి విజయలక్ష్మి నిర్వహించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మంత్రి 'నిమ్మల'



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** మంత్రి కార్యాలయం నందు సాధనాల జాహ్నవి పుట్టినరోజు సందర్భేగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో జాహ్నవి తల్లిదండ్రులు సాధనాల వెంకట సుబ్బారావు దంపతులు పాల్గొన్నారు.

## 'మందలపు' కుటుంబ సభ్యులను పరామర్శించిన వైసిపి నేతలు కొఠారు,కంభం



**లింగపాలెం,మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం చింతలపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, మఠంగూడెం గ్రామం మందలపు సాయిబాబు తండ్రి మందలపు సత్యనారాయణ ఇటీవల కాలం చేశారు.వారి కుటుంబ సభ్యులను శనివారం నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఇన్చార్జి కంభం విజయరాజు,దెందులూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కొఠారి అబ్బయ్య చౌదరి పరామర్శించారు. వీరితోపాటు లింగపాలెం మండల వైయస్సార్ పార్టీ ప్రెసిడెంట్ అన్నపనేని శాంతా రావు, ముడిచెర్ల పంచాయతీ సర్పంచ్ రావి కొండయ్య, ముసునూరి వెంకటేశ్వరరావు, ఉప్పలపాటి ప్రసాద్,కలరాయన గూడెం పంచాయతీ సర్పంచ్ స్టేట్ సోషల్ మీడియా సెక్రెటరీ చల్లగుళ్ల రవిబాబు, మఠంగూడెం పంచాయతీ సర్పంచ్ పొదిలా ప్రసాద్, లింగపాలెం మండలం యూత్ విభాగం అధ్యక్షులు చిదారాల ప్రసాద్,తదితరు నాయకులు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## కూచిపూడిలో పేకాట శిబిరంపై పోలీసుల దాడి



**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి సీఐ సిహెచ్.రాజశేఖర్‌కి రాబడిన సమాచారంతో ఎస్ఐ హరిగోపాల్ సిబ్బందితో కలిసి మండలంలోని కూచిపూడి గ్రామంలో పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు.ఈదాడిలో ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని,వారి వద్ద నుంచి మొత్తం రూ.32వేల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఎస్ఐ హరి గోపాల్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు నివారణ కోసం మారుమూల ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసామని, పేకాట కోడి పందాలు ప్రజల జీవితాలపై దుష్ఫలితాలు కలిగిస్తాయి అని,మద్యం అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారన్నారు.ఎవరు ఈ తరహా చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడినా,వారిపై కఠిన చర్యలు తప్పవు అన్నారు.గ్రామీణ ప్రజలు తమ భవిష్యత్తును నాశనం చేసే ఇటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలి అని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించే వారి సమాచారాన్ని డయల్ 112కు గాని దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని సమాచారం అందించినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ వివరించారు.

## ఎంపీపీ లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా




**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది.శనివారం ఉదయం జరగవలసిన ఈ సమావేశానికి ఎంపీటీసీలు హాజరు కాలేదు. ఈ సమావేశానికి ఎంపీపీ అధ్యక్షత వహించవలసి ఉండగా ఇటీవల ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెట్టడంతో ఆపదవి ఖాళీగా ఉంది. వైస్ ఎంపీపీగా కుక్కల వరలక్ష్మి1,గుగ్గులోతు మోహనరావు 2 ఉన్నారు. వైస్ ఎంపీపీ 1 కుక్కల వరలక్ష్మి ఎంపీపీ పై అవిశ్వాస తీర్మా నం పెట్టినప్పుడు ఎంపీటీసీలు అందరూ హాజరయ్యారు కానీ వైస్ ఎంపీపీ 1 వరలక్ష్మి హాజరు కాలేదు. మండల సర్వసభ్య సమావేశానికి వైస్ ఎంపీపీ 1అధ్యక్షత వహించేందుకు మిగిలిన ఎంపీటిసిలు అంగీకరించక పోగా నిరసన వ్యక్తం చేస్తూ సమావేశానికి హాజరు కాలేదు. దీంతో సమావేశం వాయిదా పడింది.

## గోవింద నామస్మరణతో మార్మోగిన పారిజాత గిరి ప్రదక్షిణ



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్ :** గోకుల తిరుమల పారిజాతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రీతికరమైన రోజు శనివారం రావడంతో వేకు జామినే 4.30 నిమిషాలకు సుప్రభాత సేవ ఆరాధన తీర్థప్రసాద్ వస్తే అనంతరం భక్తులకి శ్రీ స్వామి వారు విశేషమైన అలంకారంలో దర్శించారు ప్రముఖ విద్యాసంస్థ తపస విద్యా సంస్థ విద్యార్థినీ విద్యార్థులు ఈరోజు వీకెండ్‌డేగా ప్రకటించి మన పారిజాత గిరి శ్రీ శ్రీనివాసుని దర్శనానికి చిన్నారులతో గోవింద నామస్మరణతో ఆలయం మారు మోగింది విద్యార్థులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు ప్రత్యేక ప్రసాదం ఏర్పాటు చేసినారు ఈరోజు ఉచిత అన్న ప్రసాదం దాతలుగా కైకలూరు వాస్తవ్యులు శ్రీరాముల శంకరాచారి మీనా భగవతి, ఇమ్రాన్ సయ్యద్ రష్మా ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. వీరికి ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు కృషికేశ్ ఆచార్యులు రాఘవా చార్యులు శ్రీ స్వామి వారి శేష వస్త్రాలు శ్రీ స్వామివారి ప్రసాదాలు వేద ఆశీస్సులతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ అల్లూరి రామక ృష్ణ, కొప్పుల నాగ సురేంద్ర, కన్నా క ృష్ణ, ముప్పిడి భాను విష్ణు,ఆరేపల్లి నాని మడ్డి ప్రసాదు,వడగళకుమారి, దివ్య ప్రసన్న, మాదిగాని ప్రియాంక, దండు వెంకట భవాని,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్షలు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు హై స్కూల్ కేంద్రంగా శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా 8 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలకు హాజరయ్యేందుకు1778 మందికి హాల్ టికెట్లు మంజురయ్యాయి. భీమడోలు హై స్కూల్ కేంద్రానికి కేటాయించిన భీమడోలు, ద్వారకా తిరుమల ,దెందులూరు మండలాలకు చెందిన 293 మందికి హాల్ టికెట్లు విడుదలయ్యాయి. పరీక్షల నిర్వహణ కోసం 13 గదులు, ఒక్కొక్క గదికి 24 మంది వంతున పరీక్షలు రాసేందుకు కేంద్రం చీఫ్ సూపర్డెంట్ గా వ్యవహరిస్తున్న భీమడోలు హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు జి.శేష పద్మజ ఏర్పాటులను చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు 144 వ సెక్షన్ ను భీమడోలు తహసిల్దార్ బిరమాదేవి విధించారు. భీమడోలు ఎస్సై మదీనా భాష తమ సిబ్బందితో వాటిని అమలు చేశారు. ఇదేవిధంగా గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్య సిబ్బంది మురళి వైద్య సహాయ శిబిరాన్ని నిర్వహించారు. పరీక్షా కేంద్రాలను భీమడోలు తహసిల్దార్ పరిశీలించారు. భీమడోలు హై స్కూల్ పరీక్షా కేంద్రానికి ఫ్లయింగ్ స్క్వాడ్ బాధ్యులుగా జిల్లా విద్యాధికారి వెంకట లక్ష్మమ్మ వ్యవహరించారు. పరీక్షా కేంద్రానికి సిఎల్.ఓగా పెదవేగి నవోదయ పాఠశాల కు చెందిన టి సుధారాణి పనిచేశారు. పరీక్షలకు 111 మంది విద్యార్థులు హాజరయ్యారని చీఫ్ సూపర్డెంట్స్ తెలిపారు. కార్యక్రమంలో భీమడోలు రెవిన్యూ ఆర్ ఐ పాటు జగన్నాథంతోపాటు, వి.ఆర్వో .వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# పాస్టర్ బి.ఎజ్రా శాస్త్రి,నిర్మల శాస్త్రి ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్





**– ముఖ్య అతిథిలు శాసనసభ్యులు బాలరాజు, సిస్టర్ బ్లెస్సీ వెస్లీ**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** లోక రక్షకుడు యేసయ్యే అని క్రీస్తు ద్వారానే మోక్ష మార్గం పొందుతామని గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు బ్రదర్ ఎజ్రా శాస్త్రి, నిర్మల శాస్త్రి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి గ్రేస్ మందిర్ ఆధ్వర్యంలో స్థానిక రైస్ మిల్ గ్రౌండ్ నందు గ్రేస్ మందిర్ యూత్ గ్రాండ్ క్రిస్మస్ కార్యక్రమం ను వ్యవస్థాపకులు ఎజ్రా శాస్త్రి, నిర్మల శాస్త్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి గా శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా దేవుని మీద వారికి ఉన్న నమ్మకం, విశ్వాసంను ప్రజలతో పంచుకున్నారు. దేవుని రక్షణ విశిష్టతను గూర్చి జ్ఞాపకం చేసుకున్నారు. ముఖ్య ప్రసంగికురాలు సిస్టర్ బ్లెస్సివేస్లీ మాట్లాడుతూ క్రీస్తు పుట్టుకను గూర్చి లోక రక్షకుడు యేసయ్యే అని, క్రీస్తు ద్వారానే మోక్ష మార్గం అని ఆమె వాక్యాన్ని బోధించారు. ఈ గ్రాండ్ క్రిస్మస్‌లో చిన్నారులు క్రీస్తు జన్మదినాన్ని వారి చరిత్రను వివరించేలా నృత్య ప్రదర్శన చేశారు. యూత్ సభ్యులు, మహిళలు క్రిస్మస్ గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో విద్యుత్తు దీపాలు,లేజర్ కాంతులు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల నృత్య ప్రదర్శన అత్యంత కనులవిందుగా సాగింది. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, సర్పంచ్ చిర్రి జగదాంబ, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిర్రి జగదాంబ,జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, వీరబత్తుల ధనుంజయ్ రావు, మాజీ ఉప సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, యూ,పి,ఎఫ్,సేవకులు,యు,పి,ఏ, సేవకులు, తెలంగాణ సేవకులు, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జలాపహహరేశ్వర స్వామి నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం



ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక దక్షిణపు వీధి నందు వేంచేసియున్న శ్రీ జలాపహరేశ్వర స్వామి వారి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారితో ప్రమాణస్వీకారం చేయించిన శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్,నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, మేయర్ షేక్ నూర్జహాన్ , కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు,ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు,సొసైటీ బ్యాంకు చైర్మన్ అమరావతి అశోక్, జనసేన పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, జనసేన నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, నూకల సాయి ప్రసాద్, సోషల్ సర్వీస్ మురళి కృష్ణ, దోసపర్తి రాజు నాయుడు, వీర మహిళలు వెలగా గాయత్రీ, యడ్లపల్లి మమతా ,వివిధ హోదాలలో ఉన్న కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 15న జరిగే జిల్లా వైసీపీ సమావేశం విజయవంతం చేయాలి

**– వైసీపీ కన్వీనర్ విజయరాజు పిలుపు**



కామవరపుకోట ,మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రమైన ఏలూరులో ఈ నెల 15న జరిగే వైసీపీ జిల్లా స్థాయి సమావేశాన్ని విజయ వంతం చేయాలని నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు పార్టీ నాయకులకు పిలుపు ఇచ్చారు. శుక్రవారం మండలంలోని రావికంపాడు గ్రామంలో వైసీపీ నాయకులు యేసు ఇంటి దగ్గర మండల నాయకులతో ఆయన చర్చించారు. పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు చింతలపూడి నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాయంకుల సత్య నారాయణ, పార్థసారధి, సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన రావు, గుర్రాల రవికుమార్, ప్రసాద్ రెడ్డి, మేరుగు బాబురావు, కొమ్మిన నరేష్, రఘుపతిరెడ్డి, అంజిరెడ్డి, యేసుపాదం, మోహన రావు, శిరిశెట్టి సిద్దిరాజు, అచ్చియ్యతదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయిలో ఉద్యోగులు క్రీడా సంబరాలు ప్రారంభం





**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న జేసి రాహుల్ కుమార్ రెడ్డి**

**నరసాపురం, మేజర్‌న్యూస్ :** స్థానిక వైన్ కళాశాల పీజీ క్యాంపస్ గ్రౌండ్ లో నరసాపురం డివిజన్‌స్థాయి ఉద్యోగుల క్రీడలు పోటీలను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టిరాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధులతో పాటు క్రీడా పోటీలలో పాల్గొనడం వలన వారిమధ్యస్నేహపూర్వకవాతావరణాన్ని పెంపొందిస్తుందని అన్నారు. వీటిలో అనేక శాఖలకు సంబంధించిన ఉద్యోగులు పాల్గొనడం వలన ఒకరికి ఒకరు తెలియడం వలన ఆసక్తిని, ప్రోత్సాహాన్ని నింపుతుందని అన్నారు. క్రీడలలో పాల్గొనడం వలన శరీరక మానసిక ఆరోగ్యానికి దోహద పడుతుందని అన్నారు. జిల్లాలోని భీమవరం, నరసా పురం, తాడేపల్లి గూడెంలలో ఈ రోజు డివిజన్‌స్థాయి క్రీడ సంబరాలను ఒక పండుగ వాతావరణంలో ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలో 3,500 మంది వివిధ శాఖల ఉద్యోగులు క్రీడలలో పాల్గొంటు న్నారని అన్నారు. ఇందులో 1,100 మంది మహిళ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషమని అన్నారు. క్రికెట్, వాలీబాల్, సెటిల్ బ్యాట్మెంట్, క్యారమ్స్, చెస్, టెన్నిస్ వంటి 8రకాల క్రీడలలో పైస్థాయి నుండికిందిస్థాయిఉద్యోగుల వరకు పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఉత్సాహంగా క్రీడలలో పాల్గొని అందరిలోనూ ఆసక్తిని ఉత్సాహాన్ని నింపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు స్వయంగా క్రీడలలో పాల్గొని క్రీడాకారులకు ఉత్సాహాన్ని నింపారు, ముందుగా క్రీడాకారులనుపరిచయం చేసుకున్నారు. తహసిల్దార్లు ఐతం సత్యనారాయణ, రాజ్ కిషోర్, ఎంపీడీవోలు వివిధ శాఖల డివిజన్ మండల స్థాయి అధికారులు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాపు ఆత్మీయ సమారాధనకు మంత్రి 'నిమ్మల'కు ఆహ్వానం



**పాలకొల్లు / నరసాపురం,మేజర్ న్యూస్:** నియోజకవర్గం స్థాయిలో మండలంలోని సీతారాంపురంలో జరిగే తెలగ కాపు ఆత్మీయ సమారాధనకు రావలసిందిగా నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

శనివారం ఆయన కార్యాలయంలో సంఘం ప్రతినిధులు పులకడం వీర రాఘవులు, యర్రంశెట్టి నాగేశ్వరరావు, చినమిల్లి వీరబాబు, కొప్పిరెడ్డి నాగు తదితరులు ఆహ్వాన పత్రిక అందించిన వారిలో ఉన్నారు.

## శ్రీ మద్ది దేవస్థానంలో పంచామృత అభిషేకం



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్ :** మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానం నందు ఉదయం గం. 8ల నుండి ఆలయ ముఖ మండపం నందు పంచామృత అభిషేకం ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆద్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమం నందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మద్యాహ్నం గం. 3. 30లవరకు శ్రీ స్వామి వారి ఆలయమునకు వివిధ సేవల రూపేణా రూ1,58,432లు సమకూరినది. శ్రీ స్వామి వారికి స్వామి వారి నిత్యాన్నదాన సత్రం నందు సుమారు 2127 మంది భక్తులకు అన్నదానం జరిగింది. సీతారామాంజనేయ భక్త సమాజం,బంధం చర్ల గురువు చెన్ను శ్రీనివాసరావు, సభ్యురాలు గంటా కృష్ణ,గంటా గిరిజ, నందమూరి బాల మురళి, నందమూరి శేషమ్మ, 108 మందితో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. శ్రీ స్వామి వారి దర్శనమునకు విచ్చేసిన ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్,కార్యనిర్వహణాధికారిణి ఆర్. వి. చందన తెలిపారు.

## సాగర తీరంలో నూతనసంవత్సర వేడుకలు

**– కరపత్రం ఆవిష్కరించిన నాయకర్**



**నరసాపురం,మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో సహజ సౌందర్యంతో అలరారుతున్నపేరుపాలెం బీచ్ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నప్పటికీ తగిన ప్రచారం లేకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదనే భావనతో, ఈ ప్రాంతాన్ని "ఆంధ్ర గోవా"గా అభివ ృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా డిసెంబర్ 31 రాత్రి, సాయంత్రం 7 గంటల నుంచి సాగర్ తీరంలోని పేరుపాలెం బీచ్‌లో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ఈవెంట్ ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలోజబర్దస్త్ టీమ్ స్కిట్లు,డీజే జోడి డింతో డాన్స్ ప్రోగ్రామ్,వన్స్ మోర్ వాసు మిమిక్రీ,ప్రముఖ సినీ గాయకుల పాటలతో సింగింగ్ షో,మ్యూజికల్ నైట్ వంటి అనేక వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ వేడుకలను రావు, వెంకటేష్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన కరపత్రాన్నిజనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ శనివారం ఆవిష్కరించి, నియోజకవర్గ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని, పేరుపాలెం బీచ్ అభివ ృద్ధికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు.

# పేదలకు సంపద పంపిణీ చేయాలి

## – భూ పోరాటం ఎర్రజెండా సొత్తు




**– ఐక్య పోరాటాలకు సిద్ధం : రాష్ట్ర భూ సదస్సులో వక్తలు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** భూ పోరాటం ఎర్రజెండా సొత్తు,రాష్ట్రంలో సంపాదను పేదలకు పంపిణీ చేయాలని వక్తలు పేర్కొన్నారు. సిపిఐ శత వార్షికోత్సవాల గౌరవార్థంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి.కె.యం. యు)ఆధ్వర్యంలో శనివారం సిపిఐ ఏలూరు జిల్లా సూర్తే భవనంలో రాష్ట్ర భూ సదస్సు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొన్న డి.వి.వి.ఎస్. వర్మ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటంతోనే వన సంరక్షణ సమితులు ఏర్పడ్డాయని, కొంతమేర అయినా పేదలకు భూ పంపిణీ జరిగిందని పేర్కొన్నారు. భూ సంస్కరణల చట్టం వచ్చినా గ్రామీణ ప్రాంతాలలో నేటికీ పేదరికం తొలగిపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పేదరికం 5 శాతం ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుందని, అయితే ఆర్థికవేత్తలు 22 శాతంగా ఉందని తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ సిపిఐ,వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల ద్వారానే పేదవాడికి ఆత్మగౌరవం వచ్చిందన్నారు. భూములు పంపిణీ చేసిన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం భూ సేకరణ ద్వారా అభివ ృద్ధి పేరుతో బలవంతంగా పేదల నుండిభూములను లాక్కుంటుందని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ పేదల భూములకు రక్షణ కవచంగా ఉన్న 9/77 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు.జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరుపబోయే సిపిఐ శత వార్షికోత్సవాల ముగింపుకు జిల్లా నుండి పెద్ద ఎత్తున సిపిఐ, ప్రజాసంఘాల శ్రేణులు తరలి వెళుతున్నాయని తెలిపారు. బి.కె.ఎం.యు., జాతీయ కార్యవర్గ సభ్యులు బి.కేశవరెడ్డి, ప్రసంగించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.ఈ భూ సదస్సులో చిలుకూరి వెంకటేశ్వరరావు,లండ వెంకట్రావు,ఈశ్వరరావు, కంచర్ల గురవయ్య,బోడ వజ్రం,గోలిమే బాలయేసు, కూరాకులబాబురావు, గుమ్మడి లక్ష్మీనారాయణ, టి.జయరాజు,కలి శెట్టి వెంకటరావు, రామారావు,కె. రామకృష్ణ, అప్పారావు, కొండావతి,దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ‘మండలి’ వెంకట కృష్ణారావు శతజయంతి సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం



**కైకలూరు, మేజర్ న్యూస్ :** గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలం పల్లెవాడ గ్రామంలో గ్రామ ప్రముఖులు క్రీ.శే. మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని వారి విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి పేరు మీద ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం,ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలను ప్రారంభించి తెలుగు వెలుగులు భాషా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు మండలి వెంకట కృష్ణారావు సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలోఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ జానా సతీష్ మాతృమూర్తి నాగమణి మృతి




**ఇరగవరంచమేజర్‌న్యూస్ :** ఇరగవరం సబ్ ఇన్స్పెక్టర్ జానా సతీష్ మాతృమూర్తి జానా నాగమణి (59) 3వ తేదీన మృతి చెందారు. ఆమెగత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మండలంలోని కత్తవపాడు పిఏసిఎస్ అధ్యక్షులు గంటా శ్రీనివాస్,జనసేన ,టీడీపీ నాయకులు ఇంటి ఆదినారాయణ, ఈటకోట రమేష్,మట్టా శ్రీను,వివిధ గ్రామాల నాయకులు ఎస్.ఐ జానా సతీష్‌ను ఆయన స్వగ్రామంలో కలిసి సానుభూతిని తెలియజేసారు.నాగమణి ఆత్మకుశాంతి,కుటుంబ సభ్యులకు ఓదార్పును దయచేయాలని ఆకాంక్షించారు.

## 16న జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం

ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం ఈనెల 16వ తేదీ సాయంత్రం 4 గంటలకు జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో నిర్వహించడం జరుగుతుందని ఇరిగేషన్ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ సిహెచ్. దేవప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో గోదావరి పశ్చిమ డెల్టాకు రబీ పంటకు సంబంధించి నీటి లభ్యత,ఆయకట్టు గురించి,2025–26 రబీ పంట అనంతరం కాలువలు మూసివేయు తేదీ నిర్ణయం, 2026–27 ఫసలీ ఖరీఫ్ పంటకు సంబంధించి కాలువలు తెరచు తేదీ నిర్ణయం,జిల్లాలోని మీడియం,మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి పంట విస్తీర్ణం,నీటి విడుదల తేదీ నిర్ణయం,తదితర అంశాలు చర్చించడం జరుగుందన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామికి 16 రోజుల పండుగ



**చాట్రాయి, మేజర్‌న్యూస్ :** చాట్రాయి మండలం కోటపాడు శివాలయం ప్రాంగణంలో శుక్రవారం రాత్రి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారికి 16 రోజుల పండగ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గత నెల 26వ తేదీన సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ఆలయ అర్చకులు కుమ్మరికుంట భాస్కర రావు, పేటేటి గణేశుల ఆధ్వర్యంలో సుబ్రమణ్య స్వామివారి కల్యాణం నిర్వహించారు. శుక్రవారం నాటికి 16 రోజులు కావడంతో 16 రోజుల పండగను వైభవంగా జరిపించారు. శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి పవళింపు సేవలో భాగంగా ఉయ్యాలలో ఉంచి మంగళ హారతులు పాడారు. భక్తులు పాలు,పొంగళ్ళు నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## 20న పోలీస్ కస్టడిలో వ్యక్తి మృతిపై మేజిస్టిరియల్ విచారణ

ఏలూరు,మేజర్ న్యూస్ : యశ్వంత్, వయస్సు 24 సం.. అను వ్యక్తి సిసిఎస్ ఏలూరు దగ్గర పోలీస్ కస్టడిలో ఉండగా అనుమానస్పద రీతిలో మార్చి నెల 2025లో మరణించినట్లు అందిన ఫిర్యాదుపై ఈ నెల 20న విచారణ జరుగుతుందని ఆర్‌డిఓ అచ్యుత్ అంబరీష్ తెలిపారు. న్యాయవాది గ్లోజర్ డిసౌజ అనువారు ఈ ఏడాది మార్చి 14వ తేదీన ఫిర్యాదు ఇచ్చారని , అందు విషయమై మేజిస్టిరియల్ విచారణ చేసి నివేదిక ను సమర్పించమని న్యూ ఢిల్లీ లోని జాతీయ మానవహక్కుల కమిషన్ ఆదేశించియున్నారని ఆర్డిఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ద్వారా రెవిన్యూ డివిజనల్ అధికారి, ఏలూరు వారిని మేజిస్టిరియల్ విచారణ చేయుటకు నియమించారని,పై విషయములో సదరు వ్యక్తి మరణము గురించి మెజిస్టిరియల్ విచారణ నిమిత్తము ఈనెల 20 వతేదీ ఉదయం 11 గంటలకు రెవిన్యూ డివిజనల్ అధికారి ,సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు ఏలూరు వారిచే ఏలూరు రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయము నందు విచారణ జరుగుతుందన్నారు.

## రెవిన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఐవివి సత్యనారాయణ



భీమవరం /నరసాపురం, మేజర్ న్యూస్ : స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ హాల్‌లో శుక్రవారం ఏ.పి.రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పశ్చిమగోదావరి జిల్లా ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో నర్సాపురం ఇన్చార్జి తాసిల్దార్గా కొనసాగుతున్న ఐవివి సత్యనారాయణ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. పిడి జగన్ మోహన్ జిల్లా సెక్రటరీగా,సిహెచ్ రవిరాజు,జిల్లా కోశాధికారిగా ఎన్నికయ్యారు. ఎన్నికలకు కె.రమేష్ కుమార్ జిల్లా అధ్యక్షులు ,ఏ.పి.రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఏలూరు జిల్లా ఎలక్షన్ ఆఫీసర్‌గా, ఏ ప్రమోద్ కుమార్ , జిల్లా కార్యదర్శి, ఏ.పి.రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏలూరు జిల్లా అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్‌గా, యస్ జీవన్ రాణి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఏ.పి.రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ వారు ఎలక్షన్ అబ్జర్వర్లుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఇతర కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు.

## ఆది కేశవ స్వామి కి వెండి మకర తోరణం అందజేత



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ ఆది కేశవ ఎంబర్ మన్నారు దేవస్థానం నందు శ్రీ ఆదికేశవ స్వామి మూలవరులకు వెండి మకర తోరణం సమర్పించినవారు. గన్నబత్తుల వెంకట కృష్ణ రామారావు భార్య సుబ్బాయమ్మ జ్ఞాపకార్థం రామానుజ స్వామి మూలవర్లకు వెండి కిరీటాన్ని శనివారం అందజేశారు. విశాఖపట్నం వాస్తవ్యులు శ్రీమాన్ డాక్టర్ తట్టా రఘురామ్ స్థానాచార్యులు కే వెంకటాచార్యులు, ప్రధాన అర్చకులు పెద్దింటి రామా రామ్మోహన్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఈ వెండి వస్తువులకు సంప్రోక్షణ చేసి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జీవీకే రామారావు కుటుంబ సభ్యులు, విశాఖపట్నం మాతృశ్రీ శేషసాయి, కీర్తిశేషులు టీవీఎన్ ఆచార్యులు వారి కుటుంబ సభ్యులు పట్టణంలో ప్రముఖులు పాల్గొన్నారు. చైర్మన్ పుప్పాల వెంకట కృష్ణారావు, కార్యనిర్వా అధికారి ఆర్ వి వి ఎస్ రామచంద్ర కుమార్ ఏర్పాట్లు చేశారు.

## ఏసుక్రీస్తు చూపిన మార్గంలో అందరూ నడవాలి : విప్ నాయకర్



**నరసాపురం, మేజర్ న్యూస్:** పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రభుత్వ విప్ నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సహనం, సానుభూతి వంటి విలువలను మన జీవితాల్లో నింపే పవిత్ర పండుగ అని పేర్కొన్నారు. క్రీస్తు ప్రభువు చూపించిన సేవాభావం, మనుషుల మధ్య సమానత్వం మానవతా సందేశాన్ని అందరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గంలోని జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వందే భారత్ ప్రారంభోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు





– ప్రజాప్రతినిధులకు,కూటమి నాయకులకు ఆహ్వానాలు

**భీమవరం,మేజర్ న్యూస్ :** నరసాపురం – చెన్నై మధ్య మొట్టమొదటి వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించడానికి భారతీయ జనతా పార్టీ నాయకులు నిర్ణయించారు. ఈ చారిత్రక కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులను, ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులను ఆహ్వానించేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు.కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తరుపున బీజేపీ జిల్లా నాయకులు శనివారం ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు రాజ్యసభ ఎంపీ పాకా సత్యనారాయణ, టీడీపీ భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి,టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి,టీడీపీ స్టేట్ సెక్రెటరీ కోళ్ళ నాగేశ్వరరావు తదితర ప్రముఖులను కలసి ఆహ్వాన పత్రిక తోపాటు నరసాపురం నుండి వందే భారత్ రైలులో ప్రయాణించడానికి ప్రత్యేక టికెట్‌ను సైతం అతిథులకు అందజేసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కలిదిండి వినోద్ వర్మ,తోట గంగరాజు,పడమర మండల అధ్యక్షులు వబిలిశెట్టి ప్రసాద రావు,తూర్పు మండల అధ్యక్షులు అడబాల శివ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ నరసాపురం–చెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవం పశ్చిమ గోదావరి జిల్లాకు ఒక మైలురాయిగా నిలుస్తుందని, వందే భారత్ నర్సాపురం తీసుకురావడానికి కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ చేసిన కృషి నర్సాపురం రైల్వే చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో487 కేసులు పరిష్కారం



**నరసాపురం,మేజర్ న్యూస్:** పౌరులు సత్వర న్యాయం పొందడానికి లోక్ అదాలత్ లు ఎంతగానో దోహదం చేస్తాయని నరసాపురం 10వ జిల్లా అదనపు న్యాయమూర్తి, నరసాపురం మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ ఎ.వాసంతి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జరిగిన ప్రారంభం సభలో ఆమె మాట్లాడారు. న్యాయస్థానాల్లో వివాదాలు పరిష్కరించుకోవడానికి, వాటి ఫలాలు పొందడానికి చాలా సంవత్సరాలు నిరీక్షించి వలసి వస్తోందన్నారు.అంతే కాకుండా సుదీర్ఘ కాలయాపన వల్ల వ్యయ ప్రయాసలతో బాటు మానసిక వ్యధను కూడా కక్షిదారులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా అతి తక్కువ సమయంలో ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని వాసంతి వివరించారు.ప్రారంభ సభకు అధ్యక్షత వహించిన సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జి.గంగరాజు మాట్లాడుతూ పౌరులు తమ సమస్యల్ని పరిష్కరించుకోవడానికి న్యాయస్థానాలను ఆశ్రయించడం తప్పనిసరి అవుతుందని అన్నారు. ఈ సమస్యల్ని ఉభయ పక్షాలు సంప్రదించుకుని పరిష్కరించుకుంటే సమయం, డబ్బు ఆదా అవుతుందని తెలిపారు.అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వివాదాల పరిష్కారానికి రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. సభలో నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బూసి విశ్వేశ్వరరావు, జనరల్ సెక్రటరీ విన్నా సూర్యప్రకాశ్, సీనియర్ న్యాయవాది కానూరి స్వామి నాయుడు మాట్లాడారు.తొలుత వక్తలను కోర్టు ముఖ్య పరిపాలనాధికారి దుప్పాడ నాగేశ్వరరావు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు. అనంతరం కోర్టులో ఏర్పాటు చేసిన 4 బెంచీలు ద్వారా పలు వివాదాలను పరిష్కరించారు. బెంచ్ సభ్యులు పూరేళ్ళ శ్రీనివాస్, రంపా పుల్లాజి, వై. మాధురి, ఓ.జ్యోతి మాంగల్య పాల్గొన్నారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కక్షిదారులకు సీనియర్ న్యాయవాది కానూరి స్వామి నాయుడు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులు.87సివిల్ కేసులు..37మోటార్ ప్రమాద బీమా కేసులు 1.ఎక్సైజ్ కేసులు.94, మనోవర్తి కేసులు..6. చెక్ బౌన్స్ కేసులు..5.బెంచ్ కోర్ట్ కేసులు, ప్రీ లిటిగేషన్..257 మొత్తం. 487 కేసులు పరిష్కరించగా రూ. 1 కోటి 91 లక్షల 57 వేల నూట ముప్పై రెండు కక్షిదారులకు లబ్ధి చేకూరినట్లు న్యాయమూర్తి ఎ. వాసంతి పత్రికలకు తెలిపారు.

# భీమడోలు మండలంలో చోరీల కలకలం



– తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్
–10 లక్షలకు పైగా విలువైన
బంగారు ఆభరణాలు,నగదు అపహరణ

**భీమడోలు,మేజర్ న్యూస్ :** మండలంలోని వేర్వేరు గ్రామాలలో ఇళ్లకు తాళాలు వేసి మూడు కుటుంబాలకు చెందిన సభ్యులు గ్రామాంతరం వెళ్లిన సందర్భంగా జరిగిన చోరీలు కలకలం రేకెత్తించాయి. మూడు దొంగతనాలు ఒకే తరహాలో డోర్ లాక్ లను తొలగించి జరిగాయి. భీమడోలు పోలీసులు తెలిపిన వివరాల మేరకు పొలసానిపల్లి ఒక కాలనీలో వేరు,వేరు ఇళ్లలో పక్క పక్కనే నివాసం ఉంటున్న గంజి సుబ్బారావు,వి. యేసయ్య ఇళ్ళలో చోరీలు జరిగాయి. ఈ సందర్భంగా 9 కాసుల బంగారం, 50 వేల రూపాయల నగదు,కొంత. వెండి సామాగ్రి చోరి జరిగినట్లు ఫిర్యాదు అందింది. దీని విలువ రూ. 10 లక్షల వరకు ఉంటుందని బాధితులు పేర్కొన్నారని తెలిపారు. ఇదే తరహాలో భీమడోలు లోని గొలుసుల గేటు సమీపంలో నివాసముంటున్న పెనుగొండ శ్రీనివాసరావు ఇంట్లో అదే తరహాలో జరిగిన చోరీలో రూ. 15 వేల రూపాయలు నగదు చోరీ జరిగినట్టు బాధితులు తెలిపారు. ఏలూరు నుంచి వచ్చిన కూస్ల్ టీం ఆధారాలను సేకరించే కార్యక్రమాన్ని చేపట్టారు. కేసు నమోదు చేసిన భీమడోలు ఎస్సై మదీనా భాష సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్‌కి నిధులు కేటాయించండి

– సిఎంకు కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు వినతి



**కలిదిండి /కైకలూరు,మేజర్ న్యూస్,** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఇటివల మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు వినతి పత్రం సమర్పించారు.

అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి వారిని సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగాఅభివృద్ధి చెందేందుకు ఉపయోగపడాలని కోరారు. అలాగే అగ్నికుల క్షత్రియులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి,ముఖ్యంగా బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందజేయాలని కోరినట్లు వివరించారు.

# హస్తకళల ఎక్స్- పో పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి నిమ్మల



**పాలకొల్లు/ నరసాపురం,మేజర్ న్యూస్:** ఈనెల 20 నుండి 24 వరకు నరసాపురంలో జరగనున్న హస్తకళల ఎక్స్పో పోస్టర్ ను నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం ఆవిష్కరించారు. పాలకొల్లు లోని ఆయన కార్యాలయంలోఈ పి సి హెచ్ సిఓఏ సభ్యులు కలవకొలను నాగతులసి రావు,ఈ పి సి హెచ్ డిప్యూటీ డైరెక్టర్ రాజేష్ సింగ్ లేస్ ఎగుమతిదారులతో కలిసి ఆవిష్కరించారు.సమావేశంలో, ప్రతినిధి బృందం ఎక్స్‌పో లక్ష్యాలనునర్సాపూర్ లేస్, ఇతర సాంప్రదాయ హస్తకళలను ప్రోత్సహించడంలో దాని ప్రాముఖ్యత గురించి మంత్రికి వివరించారు.

# వీఆర్వో సస్పెన్షన్

**కొయ్యలగూడెంరూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలో అచ్యుతాపురం గ్రామ విఆర్ఓగా పనిచేస్తున్న ఎస్ రాజేశ్వరరావు ను సస్పెండ్ చేస్తూ ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు తెలిసిన సమాచారం ప్రకారం ఇదే మండలంలో బోడిగూడెం గ్రామ విఆర్ఓగా పనిచేసిన కాలంలో రాజేశ్వరరావు విధుల్లో నిర్లక్ష్యం వహించడం, కార్యాలయానికి వెళ్లకుండా ప్రజలని వారి ఇంటికి రప్పించుకోవడం, కార్యాలయంలో సదరు ఉద్యోగులతో కుల వివక్షత చూపడం, సిబ్బందిని వేధింపులకు గురి చేయడం, బోడిగూడెం రెవెన్యూ పరిధిలో ఉన్న పలు గ్రామాల ప్రజలకు ఎటువంటి పత్రాలు మంజూరు చేయాలన్న వారి వద్ద నుండి డబ్బులు తీసుకోవడం పై అవినీతి ఆరోపణలు, తదితర అంశాలపై అంకాల గూడెం గ్రామంలో కొంతమంది ప్రజలు, మాజీ ఎంపీటీసీ కూనపాము అబ్బులు (రాజారత్నం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అయినా ఏలూరు కలెక్టర్ వారి కార్యాలయంలో ఫిర్యాదు చేయగా, ఏలూరు కలెక్టర్ జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారికి విచారణకు ఆదేశాలు జారీ చేయడంతో, ఆర్డీవో విచారణ జరిగిన తర్వాత , బోడిగూడెం గ్రామ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు లో అన్ని వాస్తవాలేనని తెలిసిన తరువాత, వీఆర్వోను విధులనుండి తొలగించడం జరిగింది. ప్రస్తుతం అచ్యుతాపురం గ్రామ వీఆర్వోగా పనిచేస్తున్న రాజేశ్వరరావును ఉన్నత అధికారులు విధుల నుండి తొలగించడంతో అచ్యుతాపురం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వైయస్సార్ పార్టీ నాయకుడు కరుటూరు చంటి తెలిపారు.